
క్లుప్తంగా

బీఓటీ పద్ధతిపై నిర్మించిన టాయిలెట్లు ప్రారంభం



సత్తెనపల్లి: పట్టణంలోని రాజీవ్‌గాంధీ కూరగాయల మార్కెట్ ఎదురు యర్రం వెంకటేశ్వర రెడ్డి కాంప్లెక్స్ పక్కన బిల్ట్ ఆపరేట్ ట్రాన్స్‌ఫర్(బీఓటీ) పద్ధతిపై నిర్మించిన టాయిలెట్లను మున్సిపల్ కమిషనర్ ఎస్.ఆనంద్ కుమార్ శుక్రవారం ప్రారంభించారు. మొత్తం 7 టాయిలెట్లు, ఒక బాత్రూమ్, మూడు యూరినల్ పాయింట్స్, ఒక మదర్ ఫీడింగ్ రూమ్, ఒక స్నానాల గదిని నిర్మించినట్లు మున్సిపల్ డీఈ మధుసూధన్‌రావు తెలిపారు. పే అండ్ యూజ్ పద్ధతిన పని చేస్తాయన్నారు. ఇటు కూరగాయల మార్కెట్‌కు వచ్చే మహిళలతో పాటు వడ్డవల్లి, గార్లపాడు సెంటర్ ప్రాంతానికి వచ్చే మహిళలకు ఇవి అనువుగా ఉంటాయన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

వరలక్ష్మి.. పాహిమాం



సత్తెనపల్లి: శ్రావణమాసం మూడో శుక్రవారం నియోజకవర్గంలో ఆధ్యాత్మిక శోభ వెల్లివిరిసింది. ఇంటింటా వరలక్ష్మి వ్రతాలు ఘనంగా జరిగాయి. ఇళ్లకు మంగళతోరణాలు కట్టి శ్రావణ లక్ష్మిని సాదరంగా ఆహ్వానించిన మహిళలు అమ్మవారి విగ్రహాలను కొలువుదీర్చి పూజలు నిర్వహించారు. ముత్తయిదువులకు పసుపు కుంకుమతో తాంబూలం అందించారు. ఆలయాల్లో జరిగిన సామూహిక వ్రతాల్లో మహిళలు భారీగా పాల్గొని అమ్మవారికి కుంకుమార్చన చేశారు. వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు. మహిళలు, యువతులు వరలక్ష్మి వ్రతాన్ని భక్తిశ్రద్ధలతో ఆచరించారు. వరాలివ్వు తల్లీ వరలక్ష్మి అంటూ వేడుకున్నారు.

మహిళాభ్యుదయమే ప్రభుత్వ ధ్యేయం

ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ



సత్తెనపల్లి: మహిళాభ్యుదయమే ప్రభుత్వ ధ్యేయమని, మహిళా సాధికారత కోసం పలు సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు ప్రభుత్వం అమలు చేస్తుందని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. పట్టణంలోని బస్టాండ్‌లో స్త్రీ శక్తి పథకం ఆయన జెండా ఊపి ప్రారంభించి మాట్లాడుతూ స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా సూపర్ సిక్స్ పథకాలలో ఒకటైన స్త్రీ శక్తి మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం ప్రారంభించామన్నారు. మహిళలు 5 రకాల బస్సుల్లో ప్రభుత్వ గుర్తింపు కార్డుతో ఫ్రీ జర్నీ చేసే వెసులుబాటు ఉందన్నారు. పల్లె వెలుగు, అల్ట్రా పల్లెవెలుగు, సిటీ ఆర్డినరీ, ఎక్స్‌ప్రెస్, మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో ఉచిత ప్రయాణం ఉంటుందన్నారు. సీఎం చంద్రబాబు అమలు చేస్తున్న పథకాలు సత్ఫలితాలు ఇస్తున్నాయన్నారు. చంద్రబాబు, పవన్ చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. వెంకటపతి కాలనీ సాంఘిక సంక్షేమ వసతి గృహ విద్యార్థినులకు నోట్‌పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్, డిపో మేనేజర్ జీఎస్‌వీవీ కుమార్, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

న్యాయవాదుల భాగస్వామ్యం చాలా కీలకం



సత్తెనపల్లి: ప్రజలకు మేలు చేసి తద్వారా పేరు తెచ్చుకోవలసిన కూటమి ప్రభుత్వం కేవలం ప్రతిపక్షాన్ని లక్ష్యంగా చేసుకొని దాడులు చేస్తున్న నేపథ్యంలో న్యాయవాదుల భాగస్వామ్యం చాలా కీలకమని వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ గజ్జల సుధీర్‌భార్గవ్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన వైఎస్సార్‌సీపీ లీగల్ సెల్ టీంతో సమావేశమయ్యారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రెడ్ బుక్ రాజ్యాంగాన్ని నడిపిస్తుందని, ఈ క్రమంలో న్యాయపోరాటం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఎన్నికల సమయంలో అనేక హామీలు ఇచ్చిన కూటమి నాయకులు ఏ ఒక్క హామీని పూర్తి స్థాయిలో అమలు చేయలేకపోయారన్నారు. ప్రశ్నించిన వారిపై దాడులు చేస్తుందన్నారు. న్యాయవాదులు పక్కాల సూరిబాబు, రాజారపు శివనాగేశ్వరరావు, మారూరి లింగారెడ్డి, చిన్నం మణిబాబు, జూపల్లి శేషయ్య, ఎం.ఏడుకొండలు, కె.మార్కు, రామిరెడ్డి, సాంబిరెడ్డి, విద్యా సాగర్‌రెడ్డి, హరి మణికంఠ, ఎ.నాగార్జున, పి.సుధీర్, బి.శ్రీనివాసరావు, నాగూర్ బాబు, నాగరాజు, రామాంజనేయులు, మరియదాసు, గుంటూరు మాణిక్యరావు, పి.వర్మ, లాజర్ తదితరులు పాల్గొన్నారు.

సర్వం... త్రివర్ణమయం

- ఘనంగా 79వ స్వాతంత్య్ర దిన వేడుకలు
- వాడవాడలా రెపరెపలాడిన మువ్వన్నెల జెండా



సత్తెనపల్లి మున్సిపల్ కార్యాలయం వద్ద...

సత్తెనపల్లి: పట్టణం, సత్తెనపల్లి మండలంలో 79వ స్వాతంత్య్ర దిన సంబరాలు శుక్రవారం అంబరాన్నంటాయి. వాడవాడలా మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, విద్యా సంస్థల్లో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు ఆయా కార్యాలయాల వద్ద జాతీయ జెండాలను ఆవిష్కరించి స్వాతంత్య్ర దినోత్సవ ప్రాముఖ్యతను తెలియజేసి మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. వివిధ పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

నకరికల్లులో...

నకరికల్లు: మండలంలో మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. 79వ స్వాతంత్య్ర దిన వేడుకలను మండలంలోని స్థానిక పోలీస్‌స్టేషన్, ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, బ్యాంకులు, పోస్టాఫీసు, ప్రజాసంఘాల కార్యాలయాలు, వివిధ సంస్థల్లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. జాతీయ జెండాను ఎగురవేసి గౌరవ వందనం సమర్పించారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ కె.పుల్లారావు, పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ చల్లా సురేష్, నర్సింగపాడులోని ఎంపీపీ పాఠశాలలో వైస్ ఎంపీపీ మేడం ప్రవీణ్‌కుమార్ రెడ్డి, సచివాలయం వద్ద సర్పంచ్ పరసా అంజమ్మ, కేజీబీవీలో ప్రిన్సిపాల్ లక్ష్మి, ఆదర్శ పాఠశాలలో ప్రిన్సిపాల్ కె.వేళాంగిణి మేరీ, ఆయా పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయుల ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో కె.వి.శివప్రసాద్, డిప్యూటీ తహసీల్దార్ కొండారెడ్డి, ఆర్ఐ సిద్దయ్య, సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

బెల్లంకొండలో...

బెల్లంకొండ: స్వాతంత్య్రం కోసం ప్రాణాలను అర్పించిన మహనీయులను స్మరించుకోవడం యువత కర్తవ్యంగా భావించాలని బెల్లంకొండ ఎంపీపీ చెన్నపురెడ్డి పద్మావెంకటేశ్వరరెడ్డి తెలిపారు. శుక్రవారం మండలంలోని అన్ని గ్రామాలలో 79వ స్వాతంత్య్ర దిన వేడుకలు ఘనంగా జరిగాయి. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అధికారులు, నాయకులు అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎంపీడీవో శ్రీనివాస్‌నాయక్, పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

అందరూ గాంధేయ మార్గాన్ని అనుసరించాలని తహసీల్దార్ ప్రవీణ్‌కుమార్ తెలిపారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ప్రవీణ్‌కుమార్ పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ డి.ప్రవీణ్ త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి, జెండా వందనం చేశారు. డిప్యూటీ తహసీల్దార్ అరుణాదేవి, వివిధ గ్రామాల వీఆర్వోలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. విద్యా వనరుల కేంద్రంలో ఎంఈవోలు బి.రాజకుమారి, బాల సుందరరావు, ఉపాధ్యాయులు, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ కవిత, నాగార్జునసాగర్ ప్రాజెక్ట్ డీసీ 7 కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. డీసీ చైర్మన్ అంచుల శివలక్ష్మి, వైస్ చైర్మన్ చొక్కా శ్రీనివాసరావు, ఏఈ ఇబ్రహీం, టీడీపీ రాష్ట్ర మైనార్టీ కార్యదర్శి పీఎస్కే మస్తాన్‌షరీఫ్, ముస్తఫా, బాల సైదులు, సిబ్బంది పాల్గొన్నారు. బెల్లంకొండ గ్రేస్ మహిళా మండలి ఆధ్వర్యంలో అధ్యక్షురాలు దుగ్గి కీర్తన జెండాను ఆవిష్కరించి, చిన్నారులకు బహుమతులు అందజేశారు.

క్రోసూరులో...

క్రోసూరు: 79వ స్వాతంత్య్ర దిన వేడుకలు మండలంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు తహసీల్దార్ కార్యాలయం, ఎంపీడీవో కార్యాలయం, వెలుగు కార్యాలయం, పోలీసుస్టేషన్, ఫైర్‌స్టేషన్, వ్యవసాయ మార్కెట్‌యార్డు, బ్యాంకులు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో స్వాతంత్య్ర దిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. దొడ్లేరు మదర్సాలో మౌలానా పాల్గొని విద్యార్థులచే జాతీయ గీతం పాడించి, త్రివర్ణ పతాకం ఎగురవేశారు. క్రోసూరు అగ్నిమాపక కేంద్రం వద్ద ఎస్ఐ పి.రవిబాబు, సర్వీస్ ప్రొవైడర్ మార్కాపురపు, ఫైర్ సిబ్బంది పాల్గొని జాతీయ జెండా ఎగురవేశారు. కేజీబీవీలో ప్రిన్స్‌పాల్ ఇందిరాప్రియదర్శిని, ఎస్ఎంసీ చైర్మన్, ఉపాధ్యాయులు పాల్గొని స్వాతంత్య్ర సమరయోధుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించి, జాతీయ జెండాను ఎగురవేశారు.

అమరావతిలో...

అమరావతి: మండలంలోని అన్ని గ్రామాల్లో పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాల్లో శుక్రవారం 79వ స్వాతంత్య్ర దిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక శ్రీరామకృష్ణ హిందూ హైస్కూల్‌లో పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు దేశ భక్తి పెంపొందించుకుంటూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. ఎందరో త్యాగధనుల కృషి ఫలితమే మనం అనుభవిస్తున్న స్వేచ్ఛాస్వాతంత్య్రాలన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ మేకల హనుమంతరావు జాతీయ జెండాను ఆవిష్కరించారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ డానియేల్, వ్యవసాయ కార్యాలయంలో ఏవో అహ్మద్, పోలీస్ సర్కిల్ కార్యాలయంలో సీఐ అచ్చియ్య, విద్యా శాఖ కార్యాలయంలో ఎంఈవో శివబాబు, పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు, తల్లిదండ్రుల కమిటీ అధ్యక్షులు జాతీయ జెండాను ఎగురవేశారు. అలాగే మండలంలో అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో సర్పంచులు మువ్వన్నెల జెండాను ఆవిష్కరించారు. ధరణికోటలో మాదాసు పావని, దిడుగులో వింతా శ్రీలక్ష్మి, మల్లాదిలో వెంపా నాగమణి, మునగోడులో బంకా విష్ణు, ఎండ్రాయిలో నాయుడు రాంబాబు, లేమల్లె ఉగ్గం పున్నమ్మ జాతీయ జెండాను ఆవిష్కరించారు. స్థానిక సీపీఎం కార్యాలయంలో మండల కార్యదర్శి బి.సూరిబాబు జాతీయ జెండాను ఆవిష్కరించారు. సీపీఎం నాయకులు, ప్రజాసంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



క్రోసూరు అగ్నిమాపక కేంద్రంలో...

రాజుపాలెంలో...

రాజుపాలెం: ఎందరో మహానుభావుల త్యాగఫలంతోనే మనం స్వేచ్ఛగా జీవించగలుగుతున్నామని ఎంపీపీ తేలుకుట్ల రాజేశ్వరిచంద్రమౌళి అన్నారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఎంపీపీ జెండా ఆవిష్కరించారు. తహసీల్దారు కార్యాలయంలో తహసీల్దారు సరోజని, పోలీస్ స్టేషన్‌లో కె.వేణుగోపాల్, పలు గ్రామాల జెడ్పీ పాఠశాలల్లో విద్యా కమిటీ చైర్మన్‌లు జెండాను ఎగురవేశారు. పీహెచ్‌సీలో డాక్టర్ రవితేజనాయక్, నవోదయ ఇంగ్లీష మీడియం పాఠశాలలో ప్రిన్సిపాల్ ప్రత్తి రామారావు, అన్ని గ్రామ సచివాలయాల్లో సిబ్బంది జెండాలను ఎగురవేశారు. విద్యుత్ కార్యాలయ ఆవరణలో ఏఈ కోటా పెదమాస్తాన్, కార్యాలయాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంఈవో-1 మల్లిఖార్జునశర్మ, ఎంఈవో-2 నరసింహారావు, రాజుపాలెం సర్పంచ్ పులిబండ్ల అశోక్, ఎంపీటీసీ బత్తుల సాంబశివరావు, విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



రాజుపాలెం తహసీల్దారు కార్యాలయంలో...



ముప్పాళ్ళ తహసీల్దార్ కార్యాలయంలో...



ఎంపీడీవో కార్యాలయంలో...



మాదల జెడ్పీ ఉన్నత పాఠశాలలో...

ముప్పాళ్ళలో...

ముప్పాళ్ళ: మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామ పంచాయతీలు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో 79వ స్వాతంత్య్ర దిన వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీపీ మారూరి పద్మ, తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ కె.నగేష్, పీహెచ్‌సీలో వైద్యాధికారి రమాదేవి, పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై వి.సోమేశ్వరరావు జాతీయ జెండాను ఎగురవేశారు. మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో, తహసీల్దార్ కార్యాలయం వద్ద జాతీయ నాయకుల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మాదల జెడ్పీ ఉన్నత పాఠశాలలో జరిగిన వేడుకల్లో పదవ తరగతి ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఐదుగురు విద్యార్థులకు ట్యాబ్‌లు అందించారు. ఈ సందర్భంగా దాతలను ఉపాధ్యాయులు, పాఠశాల కమిటీ సభ్యులు పూలమాలలతో సత్కరించారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో హెచ్ఎం కాకరపర్తి సురేష్, ఉపాధ్యాయులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు. దమ్మాలపాడు జెడ్పీ ఉన్నత పాఠశాలలో పదవ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు బహుమతులు అందించారు. విద్యార్థుల జాతీయ నాయకులు వేషధారణలు ఆకట్టుకున్నాయి. నార్నెపాడు జీఎంఆర్ పబ్లిక్ స్కూల్‌లో పాఠశాల డైరెక్టర్ జి.శివకుమార్‌రెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారు. అన్ని గ్రామ పంచాయతీల వద్ద స్వాతంత్య్ర దిన వేడుకలలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



సత్తెనపల్లి కోర్టులో స్వాతంత్య్ర దినోత్సవం

మహనీయుల త్యాగఫలమే స్వాతంత్య్రం

వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ సుధీర్‌భార్గవ్ రెడ్డి



పార్టీ శ్రేణులతో కలిసి జాతీయజెండాను ఆవిష్కరించిన డాక్టర్ సుధీర్‌భార్గవ్ రెడ్డి

సత్తెనపల్లి: మహనీయుల త్యాగ ఫలితంతోనే దేశానికి స్వాతంత్య్రం సిద్ధించిందని వైఎస్సార్‌సీపీ సత్తెనపల్లి నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ గజ్జల సుధీర్‌భార్గవ్ రెడ్డి అన్నారు. పట్టణంలోని వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ కార్యాలయం వద్ద స్వాతంత్య్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం జాతీయ జెండాను ఆవిష్కరించి, మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ స్వాతంత్య్ర ఉద్యమంలో ఎంతోమంది అమరులయ్యారన్నారు. జాతిపిత గాంధీ కలలు గన్న గ్రామ స్వరాజ్యాన్ని సాకారం చేసిన ఘనత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. కులమత రాజకీయాలకు అతీతంగా గడపగడపకు సంక్షేమాన్ని అందించారన్నారు. సచివాలయ వ్యవస్థ ద్వారా ఇంటి వద్దకే పాలన తీసుకెళ్లారన్నారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కాలయాపన చేస్తుందని, వైఎస్సార్‌సీపీ నేతలు, కార్యకర్తలపై అక్రమ కేసులు, వేధింపులు, దాడులు, హత్యాయత్నాలకు పూను కుంటుందన్నారు. ఎన్ని అక్రమ కేసులు పెట్టినా లెక్క చేయకుండా, ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడుతూ ప్రజలకు అండగా నిలవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. జాతీయ గీతాన్ని ఆలపించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు పక్కాల సూరిబాబు, చలంచర్ల సాంబశివరావు, షేక్ నాగూర్ మీరాన్, రమావత్ కోటేశ్వరరావునాయక్, జొన్నలగడ్డ ఆనంద్, షేక్ మౌలాలి, రాయపాటి పురుషోత్తమరావు, నక్కా శ్రీను, వేపూరి శ్రీనివాసరావు, భవనం రాఘవరెడ్డి, రాజారపు శివ నాగేశ్వరరావు, బండి మల్లిఖార్జునరెడ్డి, అచ్యుత శివప్రసాద్, షేక్ జలీల్, తుమ్మల వెంకటేశ్వరరావు, షేక్ నాగుల్ బాషా, ఇందూరి నరసింహారెడ్డి, సయ్యద్ ఘోరా, జూపల్లి పాల్, సందెపోగు గాంధీ, చిన్నం మణి బాబు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



బెల్లంకొండ మండల పరిషత్ కార్యాలయంలో...



బెల్లంకొండ పోలీస్‌స్టేషన్‌లో...



నకరికల్లు పోలీస్‌స్టేషన్ వద్ద...



జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్



సత్తెనపల్లి 14వ సచివాలయంలో...



రాజుపాలెం మండల పరిషత్ కార్యాలయంలో...



నకరికల్లు మండలం నర్సింగపాడులో...

ఘనంగా జెండా పండుగ

- జాతీయ జెండాను ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే నంబూరు శంకరరావు
- అచ్చంపేటలో హర్ ఘర్ తిరంగా ర్యాలీ



జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న మాజీ ఎమ్మెల్యే నంబూరు శంకరరావు

పెదకూరపాడు: స్వాతంత్య్ర సమరయోధులే దేశ యువతకు స్ఫూర్తి అని మాజీ ఎమ్మెల్యే నంబూరు శంకరరావు అన్నారు. 79వ స్వాతంత్య్ర దిన వేడుకలను గుంటూరులోని తన కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ నేతలతో కలసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నంబూరు శంకరరావు మాట్లాడుతూ ఎందరో మహనుభావుల ప్రాణత్యాగ ఫలమే స్వాతంత్య్రం అని అన్నారు.

వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో...

మండలంలోని 75త్యాళ్ళూరు గ్రామంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, మాజీ క్రోసూరు మార్కెట్‌యార్డు చైర్మన్ ఈదా సాంబిరెడ్డి ఆధ్వర్యంలో స్వాతంత్య్ర వేడుకలు జరిగాయి. జాతీయ నాయకుల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పార్టీ నేతలు పాల్గొన్నారు.

- పెదకూరపాడు సామాజిక ఆరోగ్య కేంద్రంలో స్వాతంత్య్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. వైద్యశాల సూపరిడెంట్ డాక్టర్ విద్యా జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దేశం కోసం ప్రాణాలు త్యాగం చేసిన వారిని స్మరించుకున్నారు. డాక్టర్ రమేష్, లక్ష్మి, శ్రీలక్ష్మి, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.
- పెదకూరపాడు తహసీల్దార్ కార్యాలయంలో స్వాతంత్య్ర వేడుకులు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ బెల్లంకొండ మీరయ్య, తహసీల్దార్ నీలి ధనలక్ష్మి, బెల్లంకొండ రామగోపాలరావు, భాష్యం ఆంజనేయులు, ఏటుకూరి బ్రహ్మయ్య, సిబ్బంది పాల్గొన్నారు.
- పెదకూరపాడు పోలీసుస్టేషన్‌లో ఎస్ఐ అల్లురెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. సబ్ రిజిస్ట్రార్, సబ్ ట్రెజరీ, ఎంపీడీవో, పంచాయతీ కార్యాలయం, పలు పాఠశాలల్లో జాతీయ జెండాను ఆవిష్కరించారు.
- పెదకూరపాడులోని జనచైతన్యసమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. రొటరీ క్లబ్ నేతలు పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం నేతలు, సమితి సభ్యులు, వ్యవస్థాపక అధ్యక్షుడు దాసరి విజయ బెన్నిబాబు తదితరులు పాల్గొన్నారు. మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో స్వాతంత్య్ర వేడుకులు ఘనంగా నిర్వహించారు.



పెదకూరపాడు తహసీల్దార్ కార్యాలయం వద్ద...

అచ్చంపేటలో...

అచ్చంపేటలో వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో స్వాతంత్య్ర వేడుకులు ఘనంగా నిర్వహించారు. మండల పార్టీ కన్వీనర్ చిలక చంద్రయ్య, జెడ్పీటీసీ తుమ్మా ప్రతాప్‌రెడ్డి, మాజీ ఎంపీపీ చల్లగరిక బాబు, సొసైటీ మాజీ అధ్యక్షుడు రామాశెట్టి రంగయ్య, మైనార్టీ సెల్ నాయకులు బీరువాల జానీ, కొమ్మారాల రమేష్, పున్నారావు, కమల్ సైదా నరేష్ తదితరులు పాల్గొన్నారు. బీజేపీ ఆధ్వర్యంలో అచ్చంపేటలో స్వాతంత్య్ర వేడుకులు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలసి హర్‌ఘర్ తిరంగా ర్యాలీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు లక్ష్మాచారి, తిరుపతి స్వామి, గోపాలకృష్ణ, వెంకటేశ్వర్లు, కృష్ణానాయక్, శ్రీనివాసరావు పాల్గొన్నారు.



పెదకూరపాడు సీహెచ్‌సీలో...



అచ్చంపేటలో హర్ ఘర్ తిరంగ్ ర్యాలీ...



పెదకూరపాడు పోలీసుస్టేషన్ వద్ద...



నకరికల్లు తహసీల్దార్ కార్యాలయం వద్ద...



పట్టణంలోని 2వ సచివాలయంలో...



సత్తెనపల్లి ఎంపీడీవో కార్యాలయం వద్ద...

సీపీఐ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

సత్తెనపల్లి: సీపీఐ 28వ రాష్ట్ర మహాసభలు ఈ నెల 20 నుం రుంట 25వ తేదీ వరకు ప్రకాశం జిల్లా ఒంగోలులో జరుగుతాయని, ఆ మహసభలను జయప్రదం చేయాలని సీపీఐ సత్తెనపల్లి పట్టణ కార్యదర్శి వల్లెం లక్ష్మీచెన్నకేశవరావు పిలుపునిచ్చారు. పట్టణ సీపీఐ కార్యాలయంలో శుక్రవారం రాష్ట్ర మహాసభల వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. లక్ష్మీచెన్నకేశవరావు మాట్లాడుతూ ఈ నెల 23న ఒంగోలు నగరంలో సాయంత్రం 3 గంటలకు నెల్లూరు బస్టాండు మున్సిపల్ గ్రౌండ్ నుంచి మహాప్రదర్శన జరుగుతుందన్నారు. అనంతరం అద్దంకి బస్టాండు, కొత్త మార్కెట్ మైదానంలో గొప్ప బహిరంగ సభ జరుగుతుందన్నారు. సభాధ్యక్షులుగా మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ ముఖ్య అతిథులుగా జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా, జాతీయ కార్యదర్శి కె.నారాయణ, తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, ఏఐకేఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి రావుల వెంకయ్య, జాతీయ కార్యవర్గ సభ్యురాలు అక్కినేని వనజ, ఏపీ సహాయ కార్యదర్శి నాగేశ్వరరావు తదితరులు పాల్గొంటారన్నారు.